క్లుప్తంగా

వెంకటేశ్వరస్వామి కల్యాణం

అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): అన్నపురెడ్డిపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛరణల నడుమ అర్చకులు కల్యాణం నిర్వహించగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

భద్రాచలంఅర్బన్: ఐఎన్‌టీయూసీ అనుబంధ టీఎస్‌ఈఈయూ ఏర్పడి 70 ఏళ్ల పూర్తయిన సందర్భంగా భద్రాచలంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించారు. ఈ పతాకాన్ని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆవిష్కరించి మాట్లాడారు. యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, రాజేష్, నాయకులు త్రినాథ్‌రెడ్డి, సర్వేశ్వరరావు, ఆదినారాయణ, వెంకటయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మద్దతు ధర కల్పించాలి

దుమ్ముగూడెం: రైతులు పండించిన అన్ని పంటలను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు సున్నం వీరభద్రం డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యాన ముద్రించిన కరపత్రాలను మండలంలోని చిన్నార్లగూడెంలో ఆయన శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు రామలక్ష్మి, కన్నయ్య, లక్ష్మి, పున్నమ్మ, సాయన్న, రాంశెట్టి పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి ప్రోత్సాహం

దుమ్ముగూడెం : మండలంలోని రైతుల అభివృద్ధి కోసం నాయకులు పార్టీలకతీతంగా కృషి చేయాలని ఆదర్శ రైతు సాగి శ్రీనివాసరాజు కోరారు. మండలంలోని పెద్ద కమలాపురంలో చిన్న, సన్నకారు రైతులకు విద్యుత్ మోటార్ కనెక్షన్ల కోసం శనివారం వివరాలు సేకరించారు. అనంతరం మాట్లాడుతూ జలగం వెంగళరావు ట్రస్టు ద్వారా సబ్సిడీ మోటార్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాంకుమార్, గొంది గోపాలరావు, వర్ల హరిబాబు, వర్ల ప్రసాద్, మర్మం నాగేశ్వరావు, తునికి శ్రీను పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

మణుగూరు రూరల్: ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మణుగూరులోని సీపీఐ కార్యాలయంలో జరిగిన శనివారం సమావేశంలో ఆయన పాల్గొని ఆవిర్భావ దినోత్సవ నిర్వహణపై సూచనలు చేశారు. నాయకులు రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, తోట రమేష్, రాజబాబు, కొత్తపల్లి సీతారాములు, ఎస్వీ.నాయుడు, వీరమల్లు పాల్గొన్నారు.

5న వర్ధంతి సభ

గుండాల: వచ్చేనెల 5న ఇల్లెందులో జరగనున్న చంద్రశేఖర్ ప్రసాద్, నీలం రామచంద్రయ్య వర్ధంతి సభను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ కోరారు. మండలం కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50 ఏళ్లుగా పీడీఎస్‌యూ ద్వారా విద్యార్థి హక్కులు, సమస్యల సాధనకు పోరాడుతున్నట్లు తెలిపారు. నాయకులు జస్వంత్, ప్రశాంత్, శ్రీనివాస్, ప్రకాష్, మధు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చేపపిల్లల పంపిణీ

ములకలపల్లి : మండల పరిధిలోని పలు చెరువుల్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లలను శనివారం విడుదల చేశారు. తొలుత ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీఓ లక్ష్మయ్య, వ్యవసాయాధికారి అరుణ్‌బాబు చేతుల మీదుగా మత్స్య సొసైటీ సభ్యులకు చేప పిల్లలు అందజేశారు. మండల పరిధిలోని 43 చెరువులకు గాను 2,32,500 చేప పిల్లలను అందజేసినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఇంతియాజ్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఫీల్డ్ ఆఫీసర్ మిడియం మంగరాజు సిబ్బంది సూర్యప్రకాశ్, రాంబాబుతో పాటు , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ యూనియన్ ఏర్పాటు



నూతన కార్యవర్గ బాధ్యులు...

అశ్వారావుపేట: ఐఎన్‌టీయూసీ అనుబంధంగా అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్‌ను శనివారం అశ్వారావుపేటలో ఏర్పాటు చేశారు. సీయూపీఎస్ అనుబంధ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షురాలుగా పి.మణెమ్మ, కార్యదర్శిగా ఎస్‌బీటీఎస్.లక్ష్మి, కోశాధికారిగా వరలక్ష్మితోపాటు సభ్యులుగా కె.అనసూయ, కె.నాగమణి, కుమారి, సరస్వతి, సుందరి, రోజా, ఇందు, శిరీష, మైబును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.



వివిధ ఆకృతుల్లో తయారు చేసిన కేకులు

ఆకట్టుకునేలా.. నోరూరేలా!

ట్రెండీ లుక్‌తో కేక్‌లు...

- వినూత్న డిజైన్లలో రూపొందిస్తున్న బేకరీలు
- యువత, చిన్నారులను ఆకట్టుకునేలా తయారీ

సండే స్పెషల్

గతంలో పుట్టిన రోజులకు మాత్రమే కేక్ కట్ చేయడం ఆనవాయితీ. కానీ ఇప్పుడు ప్రత్యేక సందర్భం ఏదైనా కేక్ కట్ చేయాల్సిందే. పుట్టినరోజు, ఎంగేజ్‌మెంట్, పెళ్లి, కిట్టీ పార్టీ ఇలా ఏదైనా కేక్ కటింగ్‌తోనే మొదలవుతోంది. ఈ నేపధ్యాన సందర్భానికి అనుగుణంగా అన్నివర్గాలను ఆకట్టుకునేలా వెరైటీ డిజైన్లతో బేకరీల యాజమాన్యాలు కేక్‌లను రూపొందిస్తున్నాయి. చూడదానికి అందంగా ఉండేలా, నోరూరించేలా సిద్ధమవుతున్న కేక్‌లు యువతను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

– భద్రాచలంఅర్బన్

క్రీమ్ కేక్‌లు..

సాధారణ బన్‌తో చేసే కేక్‌లే కాక క్రీమ్ కేక్‌లకు ఇటీవల డిమాండ్ పెరిగింది. క్రీమ్‌తో ఎన్ని రకాలుగానైనా కేక్‌లను తయారుచేసే వీలు ఉండడంతో బేకరీల్లో సిద్ధం చేస్తున్నారు. బర్త్ డే, న్యూయర్, పండుగలు, విజయోత్సవాలు, క్రిస్మస్, వాలంటైన్స్ డే, మ్యారేజ్ డే ఇలా సందర్భానికి తగ్గట్టుగా ఆర్డర్ ఇవ్వడమే తరువాయి ప్రజల అభిరుచి మేరకు కేక్‌లు తయారుచేస్తున్నారు.300 గ్రాములు మొదలు 50 కేజీల వరకు ఆకట్టుకునే ఆకృతుల్లో కేక్‌లను బేకరీ నిర్వాహకులు రూపొందిస్తున్నారు. భద్రాచలం పట్టణంలో సుమారు 20కు పైగా ఉన్న బేకరీల్లో పేరొందిన బేకరీల్లో ఎప్పుడూ కేక్‌లు సిద్ధం ఉంటాయి.

రూ.200 నుంచి మొదలు

వినియోగదారుల ఆసక్తి, అభిరుచి, డిజైన్, ఫ్లేవర్, సైజ్ ఆధారంగా రూ.200 నుంచి రూ.వేలల్లో కేక్‌లు ధర పలుకుతున్నాయి. ప్రస్తుతం యువత నూతన డిజైన్ల వైపు మొగ్గు చూపుతోంది. భద్రాచలం పట్టణంలో బేకరీలు ఇందుకు తగ్గట్టు ప్రధానంగా చాక్లెట్ ఫ్లేవర్, బ్లాక్ ఫారెస్ట్, పైనాపిల్ వంటి సుమారు వందల రకాల కేక్‌లను తయారు చేస్తున్నాయి. అలాగే పలువురు వినియోగదారులు తమకు ఇష్టమైన కార్టున్, క్రికెట్ పిచ్, హీరోలు, బేబీ ఫొటోలు, గ్రీన్ సీనరీలు, అభిమాన నాయకులు, క్రీడాకారులు, వంటి చిత్రాలతో కేక్‌లను తయారు చేయించుకుంటున్నారు.



బార్బీ డాల్ బొమ్మ, ఫొటోలతో చేయించిన కేక్

సంతోషంగా అనిపించింది



మా పాప నియా బర్త్‌డే కోసం కేక్ ఆర్డర్ ఇచ్చాం. ఇందుకోసం రూ.5వేలు అయింది. అమ్మాయికి నచ్చే విధంగా కేక్‌ను డిజైన్ చేయించాం. బంధువులు, స్నేహితులు బర్త్‌డేకు వచ్చారు. అందరూ కేక్‌ను ఆసక్తిగా చూడడం ఆనందంగా అనిపించింది.

– రామకృష్ణ, వెంకటేశ్వరకాలనీ, భద్రాచలం

డిజైన్లకు డిమాండ్



యువత ట్రెండీ డిజైన్ల కేక్ ఆర్డర్లు ఇస్తున్నారు. ఆన్‌లైన్‌లో మోడళ్లు చూపించినా తయారు చేసి ఇస్తున్నాం. చిన్నపిల్లల బర్త్‌డేల సందర్భంగా కార్టూన్ కేక్‌లకు డిమాండ్ ఉంటుంది. కేక్‌ల తయారీలో నాణ్యత పాటిస్తూ అందుబాటు ధరల్లో అందిస్తున్నాం.

– అజయ్, సంజయ్ బేకరీ యజమాని, భద్రాచలం

సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహించొద్దు

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు టౌన్ : కళాశాలలో స్టాక్ రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు

మణుగూరు టౌన్: హాస్టళ్లలో విద్యార్థినులు ఇబ్బంది పడకుండా వార్డెన్లు, ఉపాధ్యాయులు సౌకర్యాలు కల్పించడమే కాక నిరంతరం పర్యవేక్షించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని లంక మల్లారంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను శనివారం తనిఖీ చేసిన ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత, మెనూ అమలుపై ఆరా తీశారు. హాస్టల్ ఆవరణలో డార్మెటరీ గదుల నిర్మాణంలో ఆలస్యంపై ప్రిన్సిపాల్‌ను అడగ్గా బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ చెబుతున్నాడని పేర్కొనగా ఐటీడీఏ అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అలాగే, ప్రహరీ నిర్మాణం, లైట్ల ఏర్పాటుపై సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పి.నవీన్, శివ, నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, కూచిపూడిబాబు, గాండ్ల సురేశ్, కొర్సా ఆనంద్, రహీం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని తగ్గించే క్రీడలు

పినపాక/అశ్వాపురం: క్రీడలు యువతలో మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని గోపాలరావుపేటలో యూత్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ రంగాల్లోనైనా విజయం సాధించవచ్చని తెలిపారు. తహసీల్దార్ నరేష్, ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామనాథంతో పాటు కంది సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, అశ్వాపురం మండలం తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు మణుగూరులో ఎమ్మెల్యేను కలిసి ప్రధాన కాలువలు, ఇతర సమస్యలపై వినతిపత్రం అందజేశారు. నాయకులు కమటం సురేష్, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి..

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకట్రావు, పక్కన అధికారులు

చర్ల: ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశించారు. చర్ల రైతు వేదికలో శనివారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించగా తొలుత శాఖల వారీగా ప్రగతిని తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలును అధికారులు పర్యవేక్షిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ ఈదయ్య, ఐసీడీఎస్ సీడీపీఓ చైతన్య, మిషన్ భగీరథ ఏఈ రాము, ఐకేపీ ఏపీఎం దేవమణి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

దుమ్ముగూడెం: మండలంలోని బండిరేవుకు చెందిన ఇద్దరికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లుకు రూ.9వేలు, రాములుకు రూ.56వేల చెక్కులు అందజేశాక ఆయన మాట్లాడారు. మాజీ జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, నాయకులు కొమ్ము రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

ఫార్మసిస్ట్‌ను కేటాయించండి..



డీఎంహెచ్‌ఓతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ములకలపల్లి: మండలకేంద్రంలోని మంగపేట గిరిజన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ఫార్మసిస్ట్‌ను కేటాయించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ డీఎంహెచ్‌ను కోరారు. పీహెచ్‌సీని శనివారం తనిఖీ చేసిన ఆయన ఫార్మసిస్ట్ బదిలీపై వెళ్లడంతో పోస్టు ఖాళీగా ఉందని తెలుసుకున్నారు. దీంతో డీఎంహెచ్‌ఓ భాస్కర్ నాయక్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే, విధి నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. ఆతర్వాతపూసుగూడెం ఉన్నత పాఠశాలను పరిశీలించారు. స్థానిక వైద్యాధికారి శ్రీనివాస రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీకృష్ణ, నాయకులు బాల అప్పారావు, సురభి రాజేశ్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించండి

దమ్మపేట: పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని గండుగులపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే మంజూరైన నిధులను వసతులు, సౌకర్యాల కల్పనకు వినియోగించాలని తెలిపారు. అంతకుముందు గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈమేరకు అంగన్‌వాడీ టీచర్లకు పెండింగ్ వేతనాలు ఇప్పించాలని సీఐటీయూ నాయకుడు పిట్టల అర్జున్ కోరారు. ఈకార్యక్రమంలో సూరమ్మ, జ్యోతి, వెంకటేశ్వరమ్మ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

పిల్లలను పాఠశాలల్లో చేర్పించండి



విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న ఎంఈఓ

చంద్రుగొండ: బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించడమే కాక అందరూ హాజరయ్యేలా చూడాలని ఎంఈఓ ఎస్.సత్యనారాయణ ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని తిప్పనపల్లి శివారు తండాలోని గిరిజన ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాక విద్యార్థుల సామర్థ్యాలను తనిఖీ చేశారు. హెచ్ఎం ఇస్లావత్ వీరన్న నాయక్, ఉపాధ్యాయుడు నాను పాల్గొన్నారు.

పశువైద్యాధికారికి సన్మానం



రుబీనాను సన్మానిస్తున్న యాజమాన్యం

మణుగూరు రూరల్: అశ్వాపురం మండల పశువైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కే.రుబీనా ఫర్హీన్‌ను ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండీ.యూసఫ్ షరీఫ్ శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో చదువుకున్న ఫర్హీన్ పశువైద్యాధికారిగా ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు. కరస్పాండెంట్ ఎం.డీ.ఖాదర్, డైరెక్టర్ యాకూబ్ షరీఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యఖర్చులకు ఎల్‌ఓసీ అందజేత

అశ్వారావుపేటరూరల్: మండల కేంద్రంలోని దొంతికుంటకు చెందిన బేతి అంబేడ్కర్ చికిత్స కోసం మంజూరైన రూ.1.50లక్షల ఎల్‌ఓసీని కాంగ్రెస్ నాయకులు శనివారం అందజేశారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సిఫారసుతో ఎల్‌ఓసీ మంజూరైందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, ప్రతాప్, పుట్టి మురళి, గుమ్మళ్ల గోపి, అశోక్, హరి, రామస్వామి పాల్గొన్నారు.

అందరికీ చీరలు ఇవ్వాలి

చంద్రుగొండ: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చీరలను గిరిజనులు, పొదుపు సంఘాల మహిళలకే కాక అన్నివర్గాలకు మహిళలకు ఇవ్వాలని బీజేపీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో పొదుపు సంఘాల మహిళలకు చీరల పంపిణీని శనివారం పరిశీలించిన ఆయన మాట్లాడారు. నాయకులు భూక్యా రాంపండు తదితరులు పాల్గొన్నారు.

అమరుల సేవలు అమూల్యమైనవి

డీఎస్పీ వంగా రవీందర్‌రెడ్డి



మణుగూరు టౌన్ : రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి, తదితరులు



అశ్వారావుపేట : శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న సీఐ కరుణాకర్

మణుగూరు టౌన్: విధినిర్వహణలో అమరులైన పోలీసుల సేవలు అమూల్యమైనవని మణుగూరు డీఎస్పీ వంగా రవీందర్‌రెడ్డి తెలిపారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మణుగూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించగా ఆయన మాట్లాడారు. ఆతర్వాత సంకల్ప వాలంటరీ ఆర్గనైజింగ్ తరఫున రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. సీఐలు సతీష్‌కుమార్, అశోక్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు మేడ ప్రసాద్, రాజ్‌కుమార్, తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం

అశ్వారావుపేట: రక్తదానంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవచ్చని అశ్వారావుపేట సీఐ టి.కరుణాకర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తనకు సీనియర్ అధికారి ఒకరు యాభై సార్లకు పైగా రక్తదానం చేశారని.. రిటైర్ అయ్యాక కూడా రక్తదానం చేస్తూ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. ఈసందర్భంగా పోలీసు సిబ్బంది, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, వాసవీక్లబ్ బాధ్యులు, స్థానికులు పలువురు రక్తదానం ఎస్ఐలు యయాతి రాజు, సాయి కిషోర్ రెడ్డి, వాసవీక్లబ్ బాధ్యులు శీమకుర్తి సుబ్బారావు, భోగవల్లి రాంబాబు, ఆటో యూనియన్ అధ్యక్షుడు పఠాన్ జలాల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మునగ, వెదురు సాగుతో ఆదాయం



ప్రచార పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ

అశ్వారావుపేటరూరల్: వరి, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా మునగ, వెదురు పంటను సాగు చేస్తే అధిక ఆదాయాన్ని పొందవచ్చని ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. అశ్వారావుపేట రైతు వేదికలో మునగ, వెదురు పంటల సాగుపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ పంటల సాగుకు ఉపాధి హామి పథకం కింద విత్తనాలు, మొక్కలు సబ్సిడీపై అందిస్తామని తెలిపారు. సన్న, చిన్నకారు రైతులు ఎకరం విస్తీర్ణంలో ఈ పంటలను సాగు చేస్తే రూ.లక్ష వరకు ఆదాయం పొందొచ్చని, ఈ పంటల సాగుతో ఆర్థికాభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం పంటల సాగుకు సంబంధించిన ప్రచార పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఓ శివరాం ప్రసాద్, ఎంపీఓ సోయం ప్రసాద్, ఈజీఎస్ ఏపీఓ కె.రామచంద్రరావు, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వరరెడ్డి, సీసీ సత్తిబాబు, ఏఈఓ షాకిరా భాను, రవీంద్ర, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవీఐ వెంకటపుల్లయ్యకు సన్మానం



ఎంవీఐను సన్మానిస్తున్న అధికారులు

మణుగూరు రూరల్: గెజిటెడ్ అధికారుల సంఘం బాధ్యుడు, భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్యను మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు శనివారం సన్మానించారు. భద్రాచలంలో బాధ్యతలు స్వీకరించాక తొలిసారి మణుగూరుకు వచ్చిన ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఎంవీఐ మాట్లాడుతూ వాహన చట్టాలు, ట్రాఫిక్ నిబంధనల అమలుతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులుపాల్గొన్నారు.

భద్రాచలంలో...

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ఎంవీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటపుల్లయ్యను శనివారం తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా కన్వీనర్ వనమా శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు రాఘవులు, సభ్యులు సన్మానించారు. సంఘం బాధ్యులు రాఘవులు, నాగరాజు, బిక్షం, వెంకట్రాంరెడ్డి, జూమ్‌లాల్, మర్నాద్, జానీ పాల్గొన్నారు.

మద్దతు ధర కోసం ఆందోళనలు



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

భద్రాచలంఅర్బన్: రైతు పండించిన పంటలకు న్యాయమైన మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 25 నుంచి 31 వరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేపట్టనున్నట్లు అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు కరపత్రాలను శనివారం భద్రాచలంలో విడుదల చేయగాసంఘం రాష్ట్ర అధ్యక్షులు కెచ్చేల రంగారెడ్డి మాట్లాడారు. కేంద్రప్రభుత్వం పంట ఖర్చు కంటే తక్కువగా మద్దతు ధరలు నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ మేరకు రైతులకు న్యాయం జరిగేలా పోరాటాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నాయకులు కల్పన, భాస్కర్, కుమారి, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'హామీల అమలులో మోసం'

కరకగూడెం: ఎన్నికల సమయాన ఇచ్చిన హామీలను అమలుచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల సోమయ్య ఆరోపించారు. మండలంలోని పద్మాపురంలో తోలెం రామారావు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆడపడుచులకు కల్యాణలక్ష్మి చెక్కుతోపాటు తులం బంగారం, రూ.500కు గ్యాస్‌సిలిండర్, మహిళలకు నెలనెలా రూ.2,500 ఇస్తానన్న హామీలు ఇప్పటికీ నెరవేరలేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ఆందోళన చేపడుతామని తెలిపారు. నాయకులు తాటి సరోజిని, వెంగళరావు, ఈసం నాగేశ్వరరావు,పఠాన్ యాకూబ్ ఖాన్, ఈసం రాజబాబు, ఈసం రఘుబాబు, కొమరం బిక్షపతి, గుర్రం లాలయ్య, తొలెం రామారావు, కొమరం రవి, సులోచన మల్లేశ్వరి, సత్తెమ్మ, ఆదిలక్ష్మి, పుల్లక్క పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు రూరల్: ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) జిల్లా అధ్యక్షుడు ఆర్.మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మణుగూరులోని వివిధ ఆటో అడ్డాల్లో శనివారం జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించడంతో నిరుద్యోగులైన ఆటో కార్మికులు నష్టపోతున్నారన్నారు. ఈమేరకు ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో నవంబర్ 5న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాకు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్.వెంకట్, ఆర్.శంకర్, ఎస్.కే.మూర్తి, ఎస్.కే.బోహెల్ షావలీ, బి.రాజేష్, వి.ప్రసాద్, ఎం.రాజయ్య, బి.సూర్యనారాయణమూర్తి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.కే.అబ్బాస్, డి.చారి, వి.రాములు, పి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి కృషి



పిల్లలను పరీక్షిస్తున్న వైద్యాధికారులు

కరకగూడెం: పోషణలోపం ఉన్న పిల్లల అభివృద్ధికి అంతా కృషి చేయాలని కరకగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి కారం మధు, రాష్ట్రీయ బాల స్వస్థ్య మణుగూరు డివిజన్ వైద్యాధికారి రామలక్ష్మి సూచించారు. కరకగూడెం, మోతె సబ్ సెంటర్ల పరిధి అంగన్‌వాడీ కేంద్రాల్లోని పోషణ లోపంతో బాధపడుతున్న 12 మంది పిల్లలను పరీక్షించి అందులో ముగ్గురిని భద్రాచలంలోని న్యూట్రీషన్ రీహ్యాబిలిటేషన్ సెంటర్‌కు రిఫర్ చేశారు. అనంతరం వైద్యాధికారులు మాట్లాడుతూ.. ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే అందించాలన్నారు. హెచ్‌ఈఓ పోలెబోయిన క్రిష్ణయ్య పాల్గొన్నారు.

కార్మికులకు ఇళ్లు మంజూరు చేయాలి

అశ్వారావుపేట/అశ్వారావుపేట రూరల్: అశ్వారావుపేట మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈసందర్భంగా శనివారం తహసీల్దార్ కృష్ణప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని 30 జీపీల్లో పనిచేస్తున్న 180మంది కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు వర్తింపచేయడంతో పాటు ఇళ్లు మంజూరు చేయాలన్నారు. సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు యాదిగిరి వెంకటప్పయ్య, నర్సింహరావుతో పాటు ఆర్.విజయలక్ష్మి, తగరం ఏసు, చల్లా మల్లయ్య, ఎం.మరియమ్మ పాల్గొన్నారు.